760) శంకరాభరణం

**************************************************************************************************************

**శ్రీఅన్నమాచార్య సంకీర్తనములు (ద్వితీయ భాగము - 1000 కీర్తనలు)**
***Documented by: Sree Rama Chandra Murty Sistla (Sree Sistla)***

**************************************************************************************************************

ప|| తగుదువమ్మ నీ వందపుమరుతండ్రికి | మొగి దచ్చినమృతము మోవి నుంది గాన ||
చ|| కోమలి నీ జవ్వనము కొలదివెట్టగరాదు | ప్రేమమున మీద మీద పెరిగీ గాన |
ఆమని నీ సింగారమంత ఇంత అనరాదు | వేమారు నీ చూపు వెల్లివిరిసీ గాన ||
చ|| తొయ్యలి నీ వొరపులు తులదూచి చెప్పరాదు | నెయ్యపు నీ తురుమిదె నిక్కీ గాన |
చయ్యన నీ సొబగులిచ్చుట నియమించరాదు | అయ్యెడ నీ పిఱుదున కలవిలేదు గాన ||
చ|| వనిత నీ భావమిక వర్ణించి పలుకరాదు | కొన నీ సాదములు చిగురులు గాన |
తనరు నీ భాగ్యము తలచ నలవిగాదు | ఘనుడు శ్రీవేంకటేశు కలసితివి గాన ||